# ఒకే టికెట్ పై 15 సినిమాలు



Stories by

## Nagavalli Siva

CBI Officer

National Recognized English Author



# Nagavalli Siva

**CBI Officer**

**National Recognized English Author**

ఇతర రచనలు :













KONAGALLA'S



PH:(0883)2473983 /2478721

## ANDHRA BOOK CENTER

**Publishers - Stationery - Book sellers**

**Main Road, RAJAMAHENDRAVARAM**

# ఒకే టికెట్‌పై 15 సినిమాలు

స్టోరీస్ : **నాగవల్లి శివ**


పబ్లిషర్స్ :

**ఆంధ్రాబుక్ సెంటర్,**

పబ్లిషర్స్, స్టేషనరీ, బుక్ సెల్లర్స్

మెయిన్‌రోడ్, రాజమహేంద్రవరం.

ఫోన్ : 2473983, 2478721

సెల్ : 9247863534

వెల : 144 /-



Copyright strictly reserved by Author Nagavalli Siva.


## అంకితం

నా స్ఫూర్తి ప్రదాత



CBI Ex.Joint Director

**శ్రీ వి. వి. లక్ష్మీనారాయణ** IPS

Joint Commissioner of Police వారికి

– **శివ** M.A. English

Sub-Inspector of Police in CBI

# రచయిత గురించి...

**'నాగవల్లి శివ'. సిబిఐ ఆఫీసర్, నేషనల్ రికగ్నైజ్డ్ ఇంగ్లీష్ ఆథర్ మరియు స్టోరీ రైటర్. చిన్న వయస్సులోనే అనేక విజయాల్ని తన ఖాతాలో వేసుకున్న యూత్ ఐకాన్. ఆయన ఎందరో గొప్ప వ్యక్తుల ప్రశంసలు, అభినందనలు అందుకున్నారు. తన విజయాలకు గుర్తింపుగా అనేక సన్మానాలు పొందారు. ఈనాడు, సాక్షి, ఆంధ్ర జ్యోతి వంటి అనేక వార్తాపత్రికలు ఆయన విజయాల్ని ప్రజలందరికీ ఎలుగెత్తి చాటాయి. ఆయన ప్రస్తుతం యువతకు ఆదర్శవ్యక్తిగా మారారు.**

**కానీ ఆయనకి ఇంతటి పేరుప్రఖ్యాతులూ, విజయాలూ అంత సులువుగా లభించలేదు. ఎన్నో కష్టనష్టాలు అనుభవించిన తర్వాత శివ ఈ స్థాయికి చేరగలిగారు.**

శ్రీ నాగవల్లి శివ (వి.వి.యస్.యస్.ఆర్.కృష్ణ) ది. 8-10-1988న పశ్చిమ గోదావరి జిల్లా, గోపాలపురం మండలం, గుడ్డిగూడెం అనే మారుమూల గ్రామంలో జన్మించారు.

శివ తన ఏడవ తరగతి వరకూ తన స్వంత గ్రామమైన గుడ్డిగూడెంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదివారు. ఆ తర్వాత పదవ తరగతి వరకూ కొవ్వూరు పాడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివారు. గోపాలపురంలో శ్రీ సూర్య జూనియర్ కళాశాల యందు ఆయన తన ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేశారు. ఇంటర్మీడియట్‌లో ఉన్నప్పుడు ఆయన ఇంగ్లీషు భాషపై పట్టు సాధించారు. ఆయన తన ఇంటర్మీడియట్ వరకూ తన అమ్మమ్మ 'మాణిక్యం బుల్లెమ్మ'గారి సంరక్షణలో గుడ్డిగూడెంలోనే పెరిగారు. కానీ ఆ తర్వాత డిగ్రీ విద్యను ఆయన తండ్రి ఊరైన తూర్పుగోదావరి జిల్లా, గోకవరం మండలం, పెంటపల్లి అనే మారు మూల గ్రామంలో ఉంటూ గోకవరంలోని శ్రీ కెవియస్ డిగ్రీ కళాశాల యందు పూర్తి చేశారు.

శివ బిఎస్సీ చదువుతున్నప్పుడు గోకవరం మండలం, కొత్తపల్లి గ్రామానికి చెందిన తన తోటి విద్యార్థిని అయిన తుల్లి శివపార్వతి అలియాస్ అంజలిని ప్రేమించి డిగ్రీ ద్వితీయ సంవత్సరంలోనే ప్రేమ వివాహం చేసుకున్నారు. వారిది కులాంతర వివాహం కావడంతో వారికి పెద్దల అంగీకారం లభించలేదు. దానివల్ల వారు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. చదువు కూడా అర్థాంతరంగా ఆపివెయ్యాల్సి వచ్చింది.

ఆ తరువాత ఆయన సంకల్పంతో తనకు ఇంగ్లీషు భాషపై ఉన్న పట్టుతో ఇంగ్లీష్ టీచర్‌గా మారారు. చదువులో అత్యంత వెనుకబడిన విద్యార్థులకి కూడా

# విషయసూచిక

| | | |
|---|---|---|
| 1. | ఎవరు ? | 08 |
| | -Who is the criminal ? | |
| 2. | ది లాస్ట్ బర్త్‌డే | 22 |
| | -The day should not come. | |
| 3. | స్వాతికిరణం | 29 |
| | -A story of sincere love... | |
| 4. | డేంజర్ | 46 |
| | -Trace the mystery. | |
| 5. | ఓ విధీ ! నేరం ఎవరిది ? | 68 |
| | -Nobody can change fate. | |
| 6. | హరివిల్లు | 76 |
| | -The colours of life... | |
| 7. | ఇది సరైన శిక్షా ? | 94 |
| | -Who can judge? | |
| 8. | నిరీక్షణ | 100 |
| | -My heart is waiting for you. | |
| 9. | మనలో ఒక్కడు | 112 |
| | -The terror of evil... | |
| 10. | మిస్టరీ | 134 |
| | -The story of revenge... | |
| 11. | వండర్ మెషీన్ | 146 |
| | -The eighth wonder... | |
| 12. | నీకోసం ప్రతీక్షణం | 159 |
| | -My eyes never leave you. | |
| 13. | బిజినెస్ మేన్ | 177 |
| | -The Lover of love... | |
| 14. | ప్రక్షాళన | 189 |
| | -A new step of reformation... | |
| 15. | ఇదేదో బాగుందే చెలీ | 201 |
| | -Nonstop comedy entertainer... | |

- ప్రేమ విషాదపు ముల్లా ? ఆనందాల హరివిల్లా ? 218
- నీవు మారితే ఈ లోకం మారుతుంది. 226
- లంచగొండితనం 229
  - నేస్తమా.... 231
  - నువ్వు నాకు నచ్చావ్.... 233
  - వసంతం.... 235
  - పుస్తక జ్ఞానసముపార్జనకెందుకు తొందర...? 237
  - నిస్వార్థ ప్రేమ... 239

# ఎవరు ?

- Who is the criminal...?

❋ సమయం రాత్రి 11 అయ్యింది. రాధిక టి.వి. చూస్తూ వుంది. ఆమె తల్లి వచ్చి రాధికను నిద్రపొమ్మంది. రాధిక ఆ ప్రోగ్రాం చాలా ఇన్‌ట్రెస్ట్‌గా వుందని, అది అయ్యాక పడుకుంటానంది.

* రాధిక తల్లి తన భర్తతో రాధిక జరిగిన విషాదగతాన్ని పూర్తిగా మర్చిపోయిందనీ, ఆమె ఎప్పటిలాగే సంతోషంగానే ఉందని అంది. రాధిక తనకు రేప్ జరిగిందని క్రుంగిపోకుండా అదొక పీడకలగా భావించి మర్చిపోయిందని అనుకుని వారు చాలా ఆనందపడ్డారు.
* రాధిక ఆ ప్రోగ్రాం పూర్తికాగానే టి.వి ఆఫ్‌చేసి నిద్రపోయింది. ఆమె తల్లిదండ్రులు తమ కూతురివద్దకు వచ్చి ఆమెను ప్రేమతో చూసుకున్నారు. వారు లైట్ ఆఫ్‌చేసి డోరుమూసి తమ గదిలో నిద్రపోయారు.

❋ తెల్లవారింది. రాధిక తల్లి కాఫీ తీసుకొని రాధికను లేపడానికి ఆమె రూంకి వెళ్లింది. ఆమె ఫ్యాన్‌కి వ్రేలాడుతున్న రాధిక శవాన్ని చూసి షాక్ తిన్నది. ఆమె గుండె బ్రద్దలయ్యింది.

* రాధిక చావుని తట్టుకోలేని ఆమె తల్లిదండ్రులు క్రుంగి పోయారు. వారు అక్కడే టేబుల్‌పైఉన్న సుసైడ్ నోట్ చూశారు. రాధిక తాను రేప్‌కు గురైనందుకు ఎంతగానో బాధపడు తున్నట్లు, ఆ బాధను తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నట్లు ఆ నోట్‌లో పేర్కొంది.
* రాధిక  తాను ఆ ఘోరాన్ని మర్చిపోయి ఆనందంగా ఉందని భావించిన ఆమె తల్లిదండ్రులు ఆ ఘటనను తట్టుకోలేక పోయారు.

❋ ప్రియ, జ్యోతి, వాణి మరియు రేఖలు కాలేజికి వెళ్తున్నారు. వారి క్లాస్ 5వ ఫ్లోర్‌లో వుంది.

* ప్రియ, జ్యోతి మరియు రేఖలు తిన్నగా లిఫ్ట్ వైపు నడుస్తు న్నారు. కానీ వాణి మాత్రం మెట్ల వైపుకి వెళ్తుంది.
* రేఖ వాణిని మెట్లెక్కి వెళ్తే 5 ఫ్లోర్స్ ఎక్కేసరికి నీరసం వస్తుందనీ కావున లిఫ్ట్‌పై వెళ్దాం రమ్మని పిలిచింది.

* వాణి సమాధానం చెప్పేలోపే ప్రియ కలగజేసుకుని వాణికి లిఫ్ట్ అంటే భయమనీ, ఇప్పుడు మళ్లీ తన చిన్నప్పుడు లిఫ్ట్ ఎక్కినప్పటి కథ విప్పుతుందనీ, అప్పటి చేదు అనుభవాన్ని వర్ణించి మరీ చెబుతుందని అంది.

❋ ప్రియ మరియు తన ఫ్రెండ్స్ తమ లెక్చరర్ రాజేష్‌ను కలిశారు. అతనితో కాసేపు మాట్లాడారు.

❋ రాజేష్ క్లాస్ జరుగుతుంది. ఆయన సరదాగా క్లాస్ చెప్తున్నాడు. అంతలో అతను ప్రియ, వాణి, జ్యోతి మరియు రేఖలు డెస్క్‌లో ఏదో గమనించడం అతను చూశాడు. వారు మొబైల్‌తో ఏదో చేస్తున్నారు.

* రాజేష్ వారి వద్ద నుంచి మొబైల్ లాక్కుని అతని టేబుల్ పై పెట్టాడు. అది వాణిదని తెలుసుకొని క్లాస్ పూర్తయ్యాక దానిని తీసుకోమని అన్నాడు.

❋ వాణి క్లాస్ పూర్తయ్యాక మొబైల్ తీసుకోవడం మర్చిపోయింది. అది చివరి అవర్ కావడంతో అందరూ ఇంటికి బయలుదేరిపోయారు.

* వాణి కూడా ఆ మెట్లన్నీ దిగి క్రిందికి వచ్చింది. ఆమె ఫ్రెండ్స్ లిఫ్ట్‌లో దిగి అక్కడ ఆమెకోసం ఎదురుచూస్తున్నారు.

❋ వారంతా మాట్లాడుకుంటూ చాలా దూరం వెళ్లిపోయారు. వారు ఎవరికి వారే తమ ఇళ్లకు వెళ్లడానికి విడిపోయి నడుస్తున్నారు. వాణికి తన ఫోన్ విషయం గుర్తొచ్చింది.

* వాణి తన ఫ్రెండ్స్ కోసం చూసింది. వారెవరూ కన్పించలేదు. ఆమె తొందరగా సెల్‌ఫోన్ తెచ్చుకోవాలనే ఉద్దేశ్యంతో పరిగెత్తుకుంటూ కాలేజ్‌కు వెళ్లింది.

* వాణి పరిగెత్తుకుంటూ రావడం ప్రిన్సిపాల్ కార్ డ్రైవర్ చూశాడు. అతడు కాలేజ్ బయట కిళ్ళీకొట్టువద్ద ఛాయ్ త్రాగుతున్నాడు. అతడు ఆమెని గమనిస్తూ ఉన్నాడు.

❋ వాణి కాలేజిలోకి వెళ్లింది. అప్పటికే స్టూడెంట్స్ అందరూ వెళ్లి పోయారు. ఆమె పరిగెత్తుకుంటూ మెట్లు ఎక్కుతుంది.

* ఆమె మెట్లు ఎక్కడం ప్రిన్సిపాల్ చూశాడు. ఆమెవైపు చూస్తూ నిలబడ్డాడు.

❋ డ్రైవర్‌కు ఏదో ఫోన్ వచ్చింది. అతడు ఫోన్‌లో మాట్లాడి కాలేజ్ వైపు చూస్తూ నడుస్తున్నాడు.

❋ వాణి తన సెల్‌ఫోన్‌ను తీసుకుంది. వాణి కంగారుగా నడుస్తూ వస్తుంది. ఆమె అప్పటికే చీకటిపడడం గమనించింది. మెట్లు దిగి వెళ్లేసరికి మెయిన్

గేట్ వేసేస్తారని భావించి వాణి లిఫ్ట్ ఎక్కడానికి ధైర్యం చేసింది.

* వాణి భయపడుతూనే లిఫ్ట్ ఎక్కింది. ఆమెకి ఇప్పుడు కూడా లిఫ్ట్ చిన్నప్పటిలాగే చేదు అనుభవాన్ని రుచి చూపించింది.
* వాణి కళ్ళు తిరుగుతున్నట్లు అన్పించడంతో గట్టిగా కళ్ళు మూసు కుంది. లిఫ్ట్ వేగం తగ్గుతుంది. లిఫ్ట్ ఆగబోతుంది. కానీ వాణికి కళ్ళు తెరవడానికి ధైర్యం చాలలేదు.
* లిఫ్ట్ ఆగింది. కానీ అంతలోనే మళ్ళీ స్టార్ట్ అయ్యింది. వాణికి ఏదో గుడ్ స్మెల్ వచ్చింది. ఆమె కళ్ళు తెరవలేదు.

❁ తెల్లవారింది. ప్రియ కాలేజ్‌కి రావడానికి రెడీ అవుతుంది. వాణి తన కళ్ళు తెరిచింది. ఆమె నిర్మానుష్య ప్రదేశంలో దీనావస్థలో ఉంది. ఆమె ఒంటిమీద బట్టలులేవు. ఆమె తల చెరిగి పోయింది.

* వాణి భయపడుతూ,ఏడుస్తూ ప్రక్కన పడి ఉన్న తన డ్రెస్ వేసుకుని ప్రియకు ఫోన్‌చేసి విషయం చెప్పింది.

❁ ప్రియవెంటనే వాణి వద్దకు వెళ్ళి ఆమెని ఓదార్చింది. ప్రియ వాణి పేరెంట్స్‌కు ఫోన్‌చేసి వాణిని హాస్పటల్‌కు తీసుకెళ్ళింది.

* అంతలో వాణి తల్లిదండ్రులు కూడా అక్కడికి వచ్చారు. రాత్రి నుంచి ఆమెకోసం వెదుకుతున్న వారు ఆమెని ఆ పరిస్థితిలో చూసి ఎంతగానో బాధపడ్డారు. వారు వాణి రేప్‌కు గురయ్యిందని నిర్ధారణకు వచ్చారు.

❁ వాణి తల్లిదండ్రులు వాణిని పరీక్షించి హింసించవద్దని డాక్టర్‌ని అభ్యర్థించారు. వాణి ఎలాగూ రేప్‌కి గురయ్యిందని అర్థమవుతుందనీ దయచేసి ఆమెకి ఆ నిజంచెప్పి వాణిని బాధపెట్టవద్దనీ కోరారు. కావున వాణితో తాను రేప్‌కు గురికాలేదని, అదంతా కేవలం ఊహ అని చెప్పమని కోరారు. ప్రియ కూడా వాణికి నిజం తెలియనీయవద్దని కోరింది.

* డాక్టర్ అలాగే చేసింది. ఆమె వాణి సైకలాజికల్‌గా భయపడడంతో అలా అన్పించిందని చెప్పి వాణిని భయపడవద్దని వారించింది.
* డాక్టర్ వాణి తల్లిదండ్రులు వద్దన్నాసరే వాణికి టెస్ట్‌లు చేయించి వాణిరేప్‌కు గురయ్యిందో లేదోనని లేదా గ్యాంగ్ రేప్‌కు గురయ్యిందేమోనని పరీక్షించి రిపోర్ట్స్ కోసం పంపింది.

❁ ప్రియ వాణికి జరిగిన అన్యాయం గురించి తన ఫ్రెండ్స్ జ్యోతి, రేఖలకు తెలిపింది. రేఖ ఆ విషయం తమ లెక్చరర్ రాజేష్‌తో ప్రస్తావించి ఏం చెయ్యాలో తెలుసుకుందామని అంది. జ్యోతి, రేఖలు నేరస్తున్ని కనిపెట్టి శిక్షించాలని భావించారు.

❁ వారు ముగ్గురూ కలిసి రాజేష్ వద్దకు వెళ్లి జరిగిన విషయాన్ని అతనికి తెలియజేశారు. రాజేష్‌వారిని పోలీస్ కంప్లైంటు ఇమ్మని చెప్పి ఎస్సైతో ఫోన్‌లో మాట్లాడాడు. వారు ఆ ఎస్సైని కలిసి కంప్లైంటు ఇచ్చి వచ్చారు.

❁ వాణి ఆ డిప్రెషన్ నుంచి పూర్తిగా కోలుకోకపోవడంతో కాలేజ్‌కి కొన్నాళ్ళు సెలవుతీసుకుంది. ఎంతో చక్కగా చదివే వాణి పరిస్థితిచూసి ఆమె తల్లిదండ్రులు బాధపడ్డారు.

* వాణి తన రూంలో రెస్ట్ తీసుకుంటుంది. సమయం రాత్రి 12 అయ్యింది.
* ఒకనల్లని దుస్తులతో హెల్మెట్ పెట్టుకున్న ఒకవ్యక్తి వాణినిచంపడానికి ప్రయత్నించాడు.
* వాణి తప్పించుకుంది. గట్టిగా అరవడంతో ఆమె తల్లిదండ్రులు వచ్చారు. అంతలో ఆ వ్యక్తి పారిపోయాడు.
* వాణి కంగారుపడుతూ తన పేరెంట్స్‌తో తననెవరో చంపడానికి ప్రయత్నిస్తున్నారని చెప్పింది. వారు అదంతా ఆమె భ్రమ అని తలుపులన్నీ లాక్‌చేసి ఉండగా ఎవరూ రావడానికి అవకాశం లేదన్నారు.

❁ ఆ మరుసటి రోజు పోలీసులు కాలేజికి వచ్చారు. వారు ప్రిన్సిపాల్‌ని కలిశారు. ప్రిన్సిపాల్‌ని అనేక ప్రశ్నలు అడిగారు. ప్రిన్సిపాల్ వారి ప్రశ్నలతో కంగారుపడ్డాడు. పోలీసులు ఏదైనా అవసరం ఉంటే పిలుస్తామని స్టేషన్‌కు రావాల్సి ఉంటుందని చెప్పి వెళ్ళిపోయారు. అదంతా ప్రియ, ఆమె ఫ్రెండ్స్ చూస్తూ ఉన్నారు.

❁ పోలీసులు వెళ్లగానే ప్రిన్సిపాల్ కంగారుపడుతూ ఎవరికో ఫోన్ చేశాడు. ఆ వ్యక్తితో ఏదో మాట్లాడాడు.

* ఫోన్ పెట్టేసిన ప్రిన్సిపాల్ కంగారుగా ఎక్కడికో బయలుదేరాడు.

❁ ప్రియ తన స్నేహితురాళ్ళతో కలసి ప్రిన్సిపాల్‌ని ఫాలో చేసింది. అతడు తిన్నగా తన ఇంటికి వెళ్లి ఒక సూట్‌కేస్‌తో బయటికి వచ్చి అక్కడి నుంచి ఎవరికో ఫోన్‌చేసి తిన్నగా ఎస్సై ఇంటికి వెళ్లాడు.

* ప్రిన్సిపాల్ ఎస్సైని కలిసి అతనికి సూట్‌కేసులోంచి డబ్బుతీసి ఇచ్చాడు. ఎస్సైతో ఏదో మాట్లాడాడు. ఎస్సై చివరిగా తాను చూసుకుంటానని భరోసా ఇచ్చాడు. అదంతా చూసినప్రియ, ఆమె ఫ్రెండ్స్ ఆరేప్ వెనుక, వాణిహత్యా ప్రయత్నం లోనూ ప్రిన్సిపాల్ హస్తం ఉందని నిర్ధారించుకున్నారు. కానీవారు కంగారు పడకుండా ప్రిన్సిపాల్ ఫోన్‌లో మాట్లాడుతున్న ఆ రెండవ నేరస్తుణ్ణి కనిపెట్టాలని భావించారు. ప్రియ అదంతా తాను చూస్తుందని ముగ్గురూ కలసి ఉంటే అందరికీ అనుమానం వస్తుందని కావున వారిని క్లాస్‌లకు వెళ్లమంది.

❁ మర్నాడు. ప్రిన్సిపాల్ డ్రైవర్‌ని తన రూంలోనికి పిలిపించాడు. ప్రిన్సిపాల్, డ్రైవర్‌లు చాలాసేపు ఏదో మాట్లాడుకున్నారు. డ్రైవర్ కొంతసేపటికి బయటికి వచ్చాడు. అతడు అనుమానంగా చుట్టు ప్రక్కలకు చూస్తూ వచ్చాడు. ప్రియకు ఆ రెండవ వ్యక్తి డ్రైవర్ కావచ్చనే అనుమానం కల్గింది. ప్రియ అదంతా గమనిస్తుండడం లెక్చరర్ రాజేష్ చూశాడు.

* ఆ రాత్రి జ్యోతి ప్రియను కలవడానికి ఆమె ఇంటికి వెళ్లింది. సమయానికి ప్రియ తల్లిదండ్రులు లేరు. వారు షాపింగ్‌కు వెళ్లారు. ప్రియ స్నానం చేస్తూ వుంది. ప్రియ కోసం ఎదురు చూస్తూ జ్యోతి కూర్చుని వుంది. అంతలో ఎవరో వ్యక్తి ఆమెని చంపడానికి ప్రయత్నించాడు. జ్యోతి కంగారుపడుతూ గట్టిగా అరిచింది. అంతలో ప్రియ బయటికి వచ్చింది. ఆమె తల్లి దండ్రులు కూడా వచ్చేశారు. జ్యోతిని కంగారుపడవద్దని చెప్పి ఆమెకి తోడుగా తన హాస్టల్‌కి వెళ్లాడు ప్రియ తండ్రి. జ్యోతి భయపడుతూ తన హాస్టల్‌కి వెళ్లింది.

❁ ప్రియను జ్యోతి వెళ్లగానే తన లెక్చరర్ రాజేష్ కలిశాడు. ఆయన వారిని అనవసరంగా రిస్క్ తీసుకోవద్దనీ, పోలీసులు త్వరలోనే ఆ సమస్య పరిష్కరిస్తారని అన్నాడు. ప్రియ పై మాటకి సరేనంది.

❁ ప్రియ ఆ మర్నాడు డ్రైవర్ ఇంట్లోలేని సమయం చూసి అతని ఇంటికి వెళ్లింది. ప్రియ డ్రైవర్‌భార్యతో తానొక ఇన్సూరెన్స్ ఏజెంట్ అని చెప్పింది. తన భర్త ఆమె పేరుమీద ఇన్సూరెన్స్ చేస్తానన్నాడని, దానికోసం నాలుగు రోజుల క్రితం (వాణి రేప్ సంఘటనరోజు) ఆమె కాలేజ్‌కి వెళ్లినట్లు, అతను అప్పటికే ఇంటికి వచ్చేశాడన్నారనీ అంది.

* దానితో డ్రైవర్ భార్య ఆ రోజు తన భర్త అయిదున్నరకల్లా ఇంటికి వచ్చేసి తనను షాపింగ్‌కు తీసుకెళ్లి చీరకొన్నాడని సంబర పడుతూ చెప్పి ఆ చీర చూపించింది.

❀ ప్రియ ఆ చీరలో ఉన్న బిల్లు చూసి దాన్ని తీసుకొని ఆ షాపుకి వెళ్లి ప్రశ్నించింది. అక్కడి సేల్స్ గర్ల్స్ అది తమ షాపులోనే ఇచ్చిన బిల్లు అని, ఆ రోజు ఇద్దరు భార్యభర్తలు వచ్చి ఒక చీర కొన్నారన్నారు. దానితో ప్రియకు ఆ సంఘటనకు, డ్రైవర్‌కి ఏ మాత్రం సంబంధంలేదని నిర్ధారణ అయ్యింది.

❀ ప్రియకి ప్రిన్సిపాల్ డ్రైవర్‌తో ఏం మాట్లాడాడో తెలుసుకుంటే ఏదైనా వివరాలు తెలుస్తాయని అన్పించింది.

❀ ప్రియ డ్రైవర్ వద్దకు వెళ్లి ప్రశ్నించింది. అతడు ముందు చెప్పకపోయినా ఆ తర్వాత జరిగిన నిజాన్ని తెలిపాడు.

❀ డ్రైవర్ చెప్పినదాని ప్రకారం ఆ ఘటన జరిగినరోజు వాణి కాలేజ్‌కి పరిగెత్తుకుంటూ రావడం తాను చూశాడనీ, ఆమె లోపలికి వెళ్లగానే అతనికి ప్రిన్సిపాల్ నుంచి ఫోన్ వచ్చిందన్నాడు. ప్రిన్సిపాల్ తనకు ఏదో పని ఉందనీ కాబట్టి (డ్రైవర్‌ని) తనని వెళ్లిపొమ్మని చెప్పాడని అన్నాడు. అందువల్ల తాను ఇంటికి వెళ్లి తన భార్యను షాపింగ్‌కు తీసుకెళ్లినట్లు చెప్పాడు.

* కానీ ప్రిన్సిపాల్ అతనితో ఆ మరునాడు చెప్పకుండా ఎందుకు వెళ్లిపోయావని అన్నాడని డ్రైవర్ చెప్పాడు. ప్రిన్సిపాల్ ఆ ముందు రోజు తానే వెళ్లిపొమ్మని చెప్పి ఆ మర్నాడు ఎందుకెళ్లావని అడగడంతో అతనికి ప్రిన్సిపాల్ ప్రవర్తనలో అనుమానం కల్గిందని అన్నాడు.

❀ ప్రిన్సిపాల్ మరల ఆ ముందురోజు డ్రైవర్‌ని పర్సనల్‌గా పిలిచి వాణి రేప్ విషయం అతనితో మాట్లాడినట్లు, అతడు డ్రైవర్‌పై ఆ నేరం నెట్టాలని ప్రయత్నించినట్లు ఆ డ్రైవర్ చెప్పాడు.

* అతడు తనకు ఏ పాపం తెలియదనీ, ఆ రోజు ప్రిన్సిపాల్ ఫోన్ చేసిన ఇన్‌కమింగ్ కాల్‌ని ప్రియకు చూపించాడు.

* అతనికి ప్రిన్సిపాల్‌కి ఆ కుట్రతో ఏదో సంబంధం ఉందని అనుమానంగా ఉందన్నాడు.

- డ్రైవర్ మాటలతో ప్రియకు సీన్ మొత్తం అర్థమైంది. ప్రిన్సిపాల్ మరొకరి సాయంతో వాణిని కిడ్నాప్ చేసి రేప్ చేశాడనీ, అది బయటికి తెలియకుండా ఎస్సైకి డబ్బిచ్చి, వాణిని చంపడానికి ప్రయత్నించాడనే నిర్ధారణకు వచ్చింది. అంతేకాక అతన్ని అనుమానిస్తున్న కారణంగా ప్రియ, జ్యోతిలను కూడా చంపడానికి ప్రయత్నించాడని ప్రియ భావించింది. కానీ ఎలాగైనాసరే ఆ రెండవ నేరస్తున్ని కనిపెట్టాలని ప్రియ భావించింది.
- ప్రియ వద్దకు జ్యోతి పరిగెత్తుకుంటూ వచ్చింది. తాము వెదుకుతున్న ఆ రెండవ నేరస్తుడెవరో తెలిసిందని అంది.
  * తాను ఒక ఆడియో రికార్డింగ్ ఫైల్ తెచ్చి ప్రియను వినమంది.
  * ప్రియ ఆ ఫైల్‌ను ప్లే చేసింది. దానిలో ప్రిన్సిపాల్ ఫోన్‌లో మాట్లాడుతున్న విషయం విన్పిస్తుంది.
  * తమను ప్రియ వాళ్ళు కనిపెట్టుకున్నారనీ కావున చాలా జాగ్రత్తగా ఉండాలని ఈసారి మిస్ కాకూడదనీ అన్నాడు. 'ఎట్టి పరిస్థితుల్లోనూ మనం చేసిన ఆ రేప్ గురించి బయటికి రాకూడదు రాజేష్' అన్నాడు. అది విన్న ప్రియషాక్ అయ్యింది. తాను మంచివాడని భావించిన రాజేష్‌యే ఆ రెండవ నేరస్తుడని తెలుసుకున్న ప్రియ ఆశ్చర్యపోయింది. ఆమె అదంతా నమ్మలేకపోయింది.
- ప్రియ ఆ ఫైల్‌ను రేఖకు పంపించింది. వారిద్దరూ కలిసి తిన్నగా డిఎస్‌పి ఆఫీసుకు వస్తున్నట్లు, ఆమెను కూడా వెంటనే డ్రైవర్‌ని తీసుకొని అక్కడికి రమ్మని చెప్పింది.
- ప్రియ,జ్యోతిలు కలసి డిఎస్‌పి ఆఫీస్‌కు బయలుదేరారు. వారు ఆటో దిగి ఆఫీస్‌వైపుకి నడుస్తూ ఉండగా ఒక కారు వచ్చి అడ్డంగా ఆగింది. దానిలోంచి రాజేష్ దిగి వారిని ఆ కారు ఎక్కమన్నాడు. వారు అంగీకరించకపోవడంతో రాజేష్ మరియు మరొక ఇద్దరు వ్యక్తులు కలసి ప్రియ,జ్యోతిల్ని కిడ్నాప్ చేసి తీసుకుపోయారు.
- అదంతా అప్పుడే ఆటోదిగిన రేఖ, డ్రైవర్‌లు చూశారు. వారు వెంటనే డిఎస్‌పి వద్దకు వెళ్లి జరిగిన విషయమంతా వివరించారు. డిఎస్‌పి వారి స్టేట్‌మెంట్స్ తీసుకొని వెంటనే ప్రిన్సిపాల్, రాజేష్‌లను అరెస్టుచేసి ప్రియ, జ్యోతిలను కాపాడవలసిందిగా పోలీసుల్ని ఆజ్ఞాపించాడు.

❀ పోలీసులు ప్రిన్సిపాల్‌ని అరెస్ట్‌చేశారు. ఎంత వెదికినా వారికి రాజేష్, ప్రియ మరియు జ్యోతిల ఆచూకీ తెలియలేదు.

* వారు ప్రిన్సిపాల్‌ని తమదైన స్టైల్లో ఇంటరాగేట్ చేసి రాజేష్ వివరాలు అడిగారు.

* ప్రిన్సిపాల్ ఎంత హింసించినాసరే అతనికేమీ తెలియదనే చెప్పాడు.

* విసిగిపోయిన పోలీసులు రాజేష్‌కోసం గాలిస్తున్నారు. మీడియాలో ఈ కథనం సెన్సేషన్‌గా మారింది.

❀ పోలీసులకు రాజేష్ దొరికాడు. కానీ వారికి ప్రియ, జ్యోతిలు దొరకలేదు. వారు అతన్ని అరెస్ట్ చేసి స్టేషన్‌కు తీసుకెళ్లారు.

* రాజేష్‌ను లాకప్‌లో పెట్టారు. ఎస్సై అతన్ని ఇంటరాగేట్ చెయ్యడానికి సిద్ధపడ్డాడు.

❀ రెండు నిమిషాల తర్వాత రాజేష్ ప్రిన్సిపాల్‌ని తీసుకుని బయటికి వచ్చాడు.

* ఎస్సై మరియు మిగిలిన పోలీసులు అతని వెనుక వినయ పూర్వకంగా నిలబడ్డారు.

* రాజేష్ మీడియాతో తాను వారనుకున్నట్లు నేరస్తుడు కాదని అతనొక సిబిఐ అధికారి అని చెప్పి అతని ఐడెంటిటీ కార్డు చూపించాడు. అందరూ షాక్ అయ్యారు. అంతలో అక్కడికి ప్రియ వచ్చింది.

❀ మీడియా వారు రాజేష్ సిబిఐ ఆఫీసర్ అనీ, మరి నేరస్తుడు ఎవరనేది ఆయనే చెప్పగలరనీ ప్రచారం చేశారు. అందరూ రాజేష్ సమాచారంకోసం ఎదురు చూస్తున్నారు.

❀ రాజేష్ ఆ మిస్టరీని ఛేదించాడు. అందరికీ చిక్కు ప్రశ్నగా మారిన ఆ కేసు ముడిని రాజేష్ విప్పాడు. రాజేష్ కథనం ప్రకారం....

* అందరూ అనుమానిస్తున్నట్లు ఆ రేప్ సంఘటనకు, వాణిపై జరిగిన హత్యా ప్రయత్నానికీ ప్రిన్సిపాల్ కారణం కాదని రాజేష్ చెప్పాడు.

❀ రాజేష్ తాను కూడా మొదట్లో ప్రియ ద్వారా విషయం తెలుసుకొని ప్రిన్సిపాల్‌ని అనుమానించినట్లు చెప్పాడు. కానీ

* ప్రిన్సిపాల్‌ని అబ్జర్వేషన్‌లో పెట్టడంతో అతడు ఆ ఘటనలకు కారణం కాదని అర్థమైందని అన్నాడు.

❁ వాణిపై హత్యా ప్రయత్నం జరిగినపుడు ప్రిన్సిపాల్ తన ఇంట్లోనే ఉన్నాడనీ, కనీసం అతని ఫోన్ నుంచి ఎలాంటి కాల్ వెళ్ల లేదన్నాడు.

* అంతేకాక ఇన్నాళ్ళలో ఏ రోజూ కూడా అతను ఫోన్‌లో ఆ ప్రస్తావన ఎవరితోనూ తేలేదని అన్నాడు.
* ప్రిన్సిపాల్ తరచూ కంగారుపడుతూ మాట్లాడుతున్నది ఆ కాలేజ్ కరస్పాం డెంట్‌తో.
* ప్రిన్సిపాల్ కాలేజ్ పరువు ఎక్కడ పోతుందోనని భయపడి కంగారు పడ్డాడు. అందుకే అతడు కాలేజీ పేరు బయటపెట్టకుండా కేసుని సాల్వ్ చెయ్యమని ఎస్సైకి లంచం ఇచ్చాడు.

❁ ప్రిన్సిపాల్ ఫోన్‌కాల్స్ అన్నీ టాప్ చేయడం ద్వారా రాజేష్ ఇవన్నీ తెలుసుకున్నట్లు చెప్పాడు.

* కావున వాణి రేప్ సంఘటనకు, ప్రిన్సిపాల్‌కి ఏమాత్రం సంబంధం లేదని అన్నాడు.

❁ అంతేకాక వాణి రేప్‌తో మరే వ్యక్తికీ కూడా సంబంధం లేదన్నాడు. ఎందుకంటే వాణి అస్సలు రేప్‌కు గురికానే కాలేదని రాజేష్ చెప్పాడు. అది విన్న వారంతా ఆశ్చర్యపోయారు.

❁ వాణిని ట్రీట్ చేసిన డాక్టర్‌ని తాను కలిశాడని రాజేష్ చెప్పాడు. ఆమె రిపోర్ట్ చూసి వాణికి అస్సలు రేప్ జరగనేలేదని చెప్పింది. ఆ విధంగా వాణికి రేప్ జరగలేదని రాజేష్ నిర్ధారించాడు.

❁ వాణి కిడ్నాప్ చెయ్యబడడం నిజమే. ఆమెపై హత్యాప్రయత్నం జరగడం కూడా నిజమే. కానీ ఆమెపై అత్యాచారం జరగలేదు. దీనిని బట్టి కిడ్నాపర్ రేపిస్ట్ కాదని రాజేష్ తెలిపాడు.

* ఎందుకంటే కిడ్నాపర్ రేపిస్ట్ అయితే వాణిని రేప్ చేస్తాడు. లేదా అతడు డబ్బుకోసం కిడ్నాప్ చేసి వుంటే ఆమె ఒంటిపై నగలు దోచుకుంటాడు. కానీ కిడ్నాపర్ వాణిని రేప్ జరిగి నట్లుగా చిత్రీకరించడం జరిగింది. దీని వెనుక అసలు నిజం వేరే ఉందని రాజేష్ అన్నాడు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Oke+Ticketpai+15+Cinemalu**

* * *